నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 08 ఏప్రిల్ 2025 | పేజీలు 8



## మహిళల ఆర్థికస్వావలంభన, స్వయం ఉపాధి
# ప్రభుత్వ లక్ష్యం

**ఆత్మకూరులో 9 కుట్టుశిక్షణా కేంద్రాలు : మంత్రి ఆనం**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

మహిళల ఆర్థిక స్వావలంభన, స్వయం ఉపాధి తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో మహిళల కుట్టుశిక్షణా కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. మంత్రికి అటు రూరల్ మండల టీడీపీ నాయకులు, ఇటు పట్టణ టీడీపీ నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామ నారాయణరెడ్డి ప్రసంగిస్తూ.. మహిళల స్వయం ఉపాధి లక్ష్యంగా ఆత్మకూరు నియోజకవర్గంలో 9 కుట్టుశిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో -మిగతా 2లో

## సోలార్ పవర్ వాడుదాం..
# పర్యావరణాన్ని రక్షిద్దాం

**సబ్ స్టేషన్ శంఖుస్థాపన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

- మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
- ధాన్యం అమ్మిన 24 గంటలలో రైతుల ఖాతాలలో ఘనత చంద్రబాబుదే..
- కోవూరు నియోజకవర్గంలో 90 కోట్లతో విద్యుత్ శాఖలో ఆధునీకరణ పనులు
- ఆక్వా రైతులను ఆదుకుంటాం
- 2 నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేయండి



సోలార్ పవర్ వినియోగంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్టంలోనే రోల్‌మోడల్‌గా మారుస్తామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. వివరాలు 02లో

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను
# తొలగించుకోవాలి

**డీఆర్వో ఉదయభాస్కరరావు**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ఈ-వ్యర్థాల అనర్థాలను తెలుసుకుని మన ఇంటిలో, పని ప్రదేశంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించుకోకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు పర్యావరణానికి హాని కలిగిస్తాయని జిల్లా రెవెన్యు అధికారి ఉదయభాస్కర్‌రావు తెలిపారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఈ-వ్యర్థాలు తొలగింపుపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ వెంకట రమణతో కలిసి డీఆర్‌ఓ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ.. ఈ-వ్యర్థాలు సీసం, పాదరసం, కాడ్మియం, ఆర్సెనిక్ వంటి ప్రమాదకర పదార్థాలను కలిగి ఉంటాయని, వీటిని పీల్చడం, తీసుకోవడం లేదా చర్మాన్ని తాకడం ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడంతో, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ-వేస్ట్) పర్యావరణానికి పెద్ద సవాలుగా మారాయని, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్‌లు, బ్యాటరీలతో సహా మిలియన్ల కొద్దీ పాడైపోయిన ఎలక్ట్రానిక్ పరికరాలను పారవేయకపోతే కాలుష్యానికి దోహదం చేస్తాయన్నారు. హానికరమైన పర్యావరణ ప్రభావాలను తగ్గించడానికి, విలువైన వనరులను తిరిగి పొందడానికి శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఈ-వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం -మిగతా 2లో



## గ్రంధి జీవితం..
# కావలికి అంకితం

**కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

**కావలి, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మాజీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఏఎంసి చైర్మన్ గ్రంధి యానాది శెట్టి తన జీవితాన్ని కావలికి అంకితం చేశారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని ఎమ్మెల్యే తన కార్యాలయంలో మాట్లాడారు. యానాశెట్టి దాదాపు 30 ఏళ్లపాటు తన రాజకీయ జీవితాన్ని కావలికి అంకితం చేసి, కావలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కీలక పాత్రను పోషించారని తెలిపారు. పేదవాడిని అక్కున చేర్చుకొని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యక్తి యానాది శెట్టి అని, వారు అకాల మరణం కావలి ప్రజలని, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కావలికి ఎనలేని సేవలు అందించిన మహోన్నత వ్యక్తిగా కావలి పట్టణ ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకొని స్మరించుకునే విధంగా కావలి నడిబొడ్డున వారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, వారిని చూసైనా ప్రజలు అటువంటి భావాలను పునికిపుచ్చుకొని, మనం కూడా

## కర్మక్రతువుల భవనానికి శంకుస్థాపన

**హాజరైన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**


8లో

## కలెక్టర్‌తో కోవూరు ఎమ్మెల్యే భేటీ

చక్కెర కర్మాగారం సమస్యపై చర్చ



వివరాలు 5లో

# సోలార్ పవర్ వాడుదాం..పర్యావరణాన్ని రక్షిద్దాం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సోలార్ పవర్ వినియోగంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్టంలోనే రోల్ మాడల్‌గా మారుస్తామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఇందుకూరు మండలలోని కుడితి పాళెం గ్రామంలో ఆమె రూ.2.77 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 33/ 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కోవూరు నియోజకవర్గంలో విద్యుత్ శాఖలో 90 కోట్లు వెచ్చించి కొత్తగా త్రీ ఫేస్ పవర్ లైన్స్, 33 కేవీ లైన్స్, అదనపు ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాట్లు లాంటి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. కోవూరు నియోజకవర్గానికి 2 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌లకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కుడితి పాళెం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం వెనుక ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారం, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చొరవ ఉందన్నారు. నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో కుడితిపాలెం పరిసర ప్రాంతంలో ఇకపై అర్ధాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా మోటార్లు కాలిపోయి రైతులు నష్టపోయే పరిస్థితులు తలెత్తవన్నారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం ఆక్వా



రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంతల రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు వేసి ఆదుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్‌లకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. సాంప్రదాయ విద్యుత్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఇంట్లో సోలార్ పవర్ పవర్ వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.

'ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి' పథకంలో భాగంగా ఎస్సి, ఎస్టీలకు సోలార్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ ఇస్తుంద న్నారు. సోలార్ విద్యుత్తు ప్రోత్సాహకాల్లో భాగంగా బీసీలకు కేంద్ర ప్రభత్వం ఇచ్చే 60 వేల సబ్సిడీతో పాటు రాష్టం మరో ఇరవై వేలు ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట ప్రభత్వాలు ఇచ్చే సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని ప్రజలు సోలార్ విద్యుత్ వినియోగం వైపు మొగ్గు చూపాలన్నారు. సోలార్ పవర్ వినియోగంపై గ్రామాలలో చదువుకున్న యువత పెద్దలకు అవగాహన కల్పించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారుల పనితీరు పట్ల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. పదిహేనేళ్లుగా విద్యుత్ సదుపాయం లేని గుమ్మళ్ళదిబ్బలో వందకు పైగా స్తంబాలు వేసి యుద్ధప్రాతిపదికన విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చిన ట్రాన్స్‌కో సిబ్బందిని ఆమె అభినందించారు. రెండు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను కోరారు.

కార్యక్ర మంలో ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ విజయన్, డీఈ రమేష్ చౌదరి, ఇందుకూరుపేట మండల టీడీపీ అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మల్లికార్జున, చెంచు కిషోర్ యాదవ్, స్థానిక నాయకులు అప్పాని శ్రీనివాసులు, పిఎల్ రావు, ఇంతియా జ్జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'కంచి' ఔదార్యం - ప్రయాణీకుల సమస్యకు తాత్కాలిక పరిష్కారం

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదుట చలివేంద్రను, ప్రయాణీకులు వేచి ఉండేందుకు బెంచీలను స్థానిక నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఔదార్యంతో తమ స్వంత నిధులు వెచ్చించి ఏర్పాటు చేశారు. ఆత్మకూరు-నెల్లూరుపాళెం మార్గమధ్యంలో ఉన్న హాస్పిటల్ ఎదుట బస్సులకోసం ప్రయాణీకులు, సిబ్బంది షెల్టర్ లేక ఎండలో, వానలో ఇబ్బంది పడుతుండేవారు. ఇక్కడ ప్రయాణీకులు ఎర్రటి ఎండలో నిరీక్షిస్తున్న పరిస్థితిని తరచూ మేజర్ న్యూస్ అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళుతున్నా ఎవరూ స్పందించలేదు. ఎండలు తీవ్రంగా ఉన్నందున హాస్పిటల్ ఎదుట నిత్యం వచ్చే రోగులు, వారి సహాయకులు, సిబ్బంది సౌకర్యార్థం కంచి పరమేశ్వరరెడ్డి ఒక చలివేంద్రను ఏర్పాటు చేశారు. దాంతోపాటు ప్రయాణీకులు షెల్టర్ లేక పడుతున్న ఇబ్బందులు, ఒక బస్‌షెల్టర్ నిర్మించాలన్న అభ్యర్ధనను గమనించిన పరమేశ్వరరెడ్డి అక్కడ ప్రయాణీకుల కోసం 7సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణీకుల షెల్టర్ సమస్యకు తాత్కాలిక పరి




ష్కారం లభించింది. చలివేంద్రను వేసవి పూర్తయ్యేంతవరకు కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం అక్కడ షెల్టర్ ఏర్పాటు గురించి కూడా యోచించాలని సర్వత్రా పరమేశ్వరరెడ్డిని కోరుతున్నారు.

# మహిళల ఆర్థికస్వాలంభన, స్వయం ఉపాధి ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 90 రోజుల శిక్షణ అనంతరం వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెర వేర్చడమే లక్ష్యంగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి ఒక తల్లికి ఎందరు బడికెళ్ళే పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా 15 వేల రూపాయల వంతున అందజేస్తామని ఆనం వెల్లడించారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల వంతున అందజేస్తామని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేస్తూ రాష్టంలో పరిపాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నారని, అభివృద్ధి, సంక్షేమం రాష్టంలో సమాంతరంగా అమలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అర్హత కలిగిన అందరికీ 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్ళు నిర్మిస్తామని, ఆత్మకూరు పట్టణంలో, నియోజకవర్గంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజిలు, ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు, పక్కా గృహాలు, తదితరాలన్నింటిని ఏర్పాటు చేసి నియో జకవర్గ సమగ్రాభివృద్ధి సాధిస్తామని రామ నారాయణరెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, జిల్లా బీసీ కార్పోరేషన్ ఈడీ డాక్టర్ నిర్మలాదేవి, ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళ రాష్ట కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, రాష్ట టీడీపీ కార్యదర్శి దావా పెంచలరావు, ఆత్మకూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, మాజీ ఎంపిపి పుట్టం బ్రహ్మానందరెడ్డి, ఎంపిడివో పి.ఐజాక్ ప్రవీణ్, మున్సిపల్ కమీషనర్ సి.గంగా ప్రసాద్, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణ మ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, సాగునీటి సంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు, కౌన్సిలర్లు మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, సూరా భాస్కరరెడ్డి, గంధళ్ల వేణు, పొడమేకల పెంచలయ్య యాదవ్, షేక్ మహబూబ్‌బాషా, దగ్గుమాటి శివోటారెడ్డి, మొలబంటి రాజశేఖర్, తెలుగుదేశం నాయకులు వల్లూరు వెంకటరమణా రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, వడ్లమూడి వజ్రమ్మ, యర్రంరెడ్డి నాగ మోహన్‌రెడ్డి, గోరీ షబ్బీర్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## గ్రంథి జీవితం.. కావలికి అంకితం

*(మొదటి పేజీ తరువాయి)*

జీవితంలో ప్రజలకు కొంత సేవ చేయాలని, ఒక దృఢ సంకల్పం కల్పించే విధంగా, ఆదర్శంగా ఉండే విధంగా కాంశ్య విగ్రహాన్ని తన ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 8న సాయంత్రం 3.30 గంటలకు రాష్ట రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కలిసి ఈ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రంధి అభిమానులు, ఆయన శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, అన్ని రాజకీయ పార్టీల శ్రేణులు ఈ విగ్రహావిష్కరణకు వచ్చివారి ఆత్మకు శాంతి చేకూరే విధంగా వారు చేసిన సేవలను కొనియాడే విధంగా అందరం కలిసి ఈ కాంస్య విగ్రహాన్ని ప్రారంభిద్దామని తెలిపారు. గ్రంధి అభిమానులు అన్ని పార్టీల్లో ఉన్నారని, అందరికీ సేవ చేసిన వ్యక్తి కాబట్టి పార్టీలకతీతంగా అందరూ కూడా కలిసి రావాలని ఎమ్మెల్యే కోరారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

చాలా అవసరమన్నారు. పాత ఎలక్ట్రానిక్ వస్తువులను పునర్వినియోగం చేసేలా అధీకృత ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. ఈ-వ్యర్థాలతో నేల, నీరు, వాయు కాలుష్యాలు ఏర్పడతాయన్నారు. ప్రమాదకర పదార్థాలు భూగర్భ జలాల్లోకి చేరి, తాగునీటి, సాగునీటి వనరులను కలుషితం చేస్తాయన్నారు. ఈ-వ్యర్థాల ఫలితాలు దానిని నిర్వహించే విధానంపై ఆధారపడి ఉంటాయా, సరిగా పారవేయకపోతే కాలుష్యంతో అనారోగ్య సమస్యలతో ఆర్థిక నష్టాలను కలిగిస్తాయన్నారు.

## ఎంపీ వేమిరెడ్డిని కలిసిన జేపీ దంపతులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెంది న సీనియర్ జనసేన నాయకుడు జమ్మల పెంచలప్రసాద్ (జేపీ), శిరీషా దంపతులు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీని శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. ఆత్మకూరులో ఎంపీపరంగా చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం తదితరాల గురించి జేపీ దంపతులు ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకె ళ్ళారు. తప్పకుండా కేంద్రం ద్వారా మంజూరు కానున్న పథకాలను ప్రాధాన్యత క్రమంలో ఆత్మకూరులో అమలు చేస్తామని వేమిరెడ్డి హామీ ఇచ్చారు.



## తప్పిపోయిన బాలిక ఆచూకి లభ్యం

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని ఏఎస్‌పేట మండలం రాజవోలుకు చెందిన డిగ్రీ విద్యార్థిని ఇటీవల తప్పిపోయి ఉండగా ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ చొరవతో ఆమె ఆచూకి లభ్యం కాగా సోమవారం తల్లిదండ్రులకు స్వాధీనం చేశారు. తమ బాలిక తప్పిపోయి 20రోజులు గడుస్తుందని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ రెండు రోజుల క్రితం ఆ బాలిక బంధువులు స్తానిక డిఎస్‌పి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న సిఐ గంగాధర్ వెంటనే అక్కడకు చేరుకొని ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి వెంటనే ఆ బాలిక ఆచూకి లభింపజేస్తానని హామీ ఇవ్వగా వారు వెళ్ళిపోయారు. సిఐ గంగాధర్ ప్రత్యేకబృందం ఏర్పాటు చేసి ఆ అమ్మాయిని ఒక అబ్బాయి తీసుకెళ్ళాడని, హైదరాబాదులో ఉన్నారన్న సమచారం సేకరించారు. వెంటనే వారిని ఆత్మకూరుకు తరలింపజేసి వివరాలు నమోదు చేసుకొని అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పగించారు. 24గంటల్లోనే తమ బిడ్డ ఆచూకీ సాధించి తమకు అప్పగించడం సంతోషదాయకమంటూ సిఐ గంగాధర్‌కు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో మంగళవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నామని పట్టణ విద్యుత్ ఏఈ షేక్ జమీలాబేగమ్ పేర్కొన్నారు. వివిధ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామని, వినియోగదారులు గమనించి ఈ అంతరాయానికి సహకరించాలని జమీలా బేగం కోరారు.

# సమాజంలో ఉపాధ్యాయులు పాత్ర చాలా విలువైంది



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం టీసీ పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుచల కుమారి పదవీ విరమణ సందర్భంగా వారిని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఒట్టూరు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. కుచల కుమారి టీచర్తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, కొన్ని సందర్భాలను వివరించారు. తోటి సహోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ.. పదవీ విరమణ వార్త తనకు చాలా బాధగా ఉందని, వారు పాఠశాలలకు, పిల్లల పట్ల చూపిన శ్రద్ధ, చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ.. భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతరమయ్యారు. పదవీ విరమణ చేయనున్న కుచల కుమారిని శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందించారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు అష్ట, ఐశ్వర్య సంతోషాలతో మిగిలిన శేష జీవితాన్ని ఆహ్లాదకరంగా జీవించాలని పలువురు ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు కోరారు. అనంతరం హాజరైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి నాణ్యమైన ఆహారాన్ని అందించారు.

కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయిని భువనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు సిబ్బంది భువనేశ్వరి అభినందించారు.

# కౌలు రైతులవి ఆదాయం లేని బతుకులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కౌలు రైతు ఎకరానికి రూ.3 వేలు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని నెల్లూరు పౌర సరఫరాల సంస్థ ఏడీఎం సురేంద్రకు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా వ్యవసాయ రంగం 50 శాతంకు పైగా కౌలు రైతులు మీదే ఆధారపడి ఉందని, ఒక ఎకరాకు సుమారు 20 వేలు భూమి హక్కుదారుడికి చెల్లించాలన్నారు. ఈ సీజన్లో వ్యవసాయ ఖర్చులు పెరిగి ఎకరాకు 35 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని, సీజన్‌లో వచ్చిన మార్పులు మబ్బులు వాతావరణం వర్షపు చినుకులు రైతులకు కలిసి రాలేదన్నారు. పంటల దిగుబడి తగ్గిందని, జిల్లాలో 50 శాతం బిపిటి రకాన్ని రైతులు పండించారన్నారు. బీపీటీకి తగిన ధర లభించలేదని, ఈ వ్యవసాయ సీజన్లో కౌలు రైతులకు ఆదాయం లేకుండా వ్యవసాయ సాగు జరిగిందన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు రైతులు నష్టపోతున్నప్పుడు పుట్టికి 5 00 రూపాయలు బోనస్ ప్రకటించి ఆదుకున్నారన్నారు. ఈ సీజన్లో 36 వేల మంది కౌలు రైతులు నష్టపోయి వ్యవసాయం చేశారన్నారు. వారికి ఆర్థిక ప్రోత్సహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలో వాగులు, పోరంబోకులు, ప్రభుత్వ భూములలో లక్ష ఎకరాలలో వరి సాగు చేశారని, వీళ్లను వ్యవసాయ శాఖ గుర్తించలేదన్నారు. వీరు మద్దతు ధర లేకుండానే ధాన్యాన్ని విక్రయించుకున్నారని, అనాధీన భూములలో వరిసాగు చేసిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, ఓ.సుధాకర్, అల్లి రవికుమార్ యాదవ్, పల్నాటి సూర్యనారాయణ, పి ఆదినారాయణ, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ చలివేంద్రం ప్రారంభం




**కావలి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఆద్వి ఫౌండేషన్ వారి సహకారంతో మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త మద్దుల నరసింహారావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించగా.. ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పన ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతూ.. వేసవిలో మంచినీటిని ఎక్కువగా సేవించాలని, కూల్ డ్రింక్స్‌కు బదులుగా మజ్జిగ, తాజా పండ్లరసాలు మాత్రమే తాగాలన్నారు. అత్యవసరమైతేనే ఎండలో బయటకు గొడుగు, టోపీ లేదా తువ్వాలు ధరించి రావాలన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత 6 సంవత్సరాల నుండి వేసవిలో కావలి బస్టాండ్‌లో కావలి రెడ్‌క్రాస్ వారు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, ఈ సంవత్సరం ఆద్వి ఫౌండేషన్ వారు కూడా సహకారం అందించడం అభినందనీయమన్నారు. వేసవికాలంలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది కొరకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా 50 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు జెనిగర్ల మనోహర్, ఆద్వి ఫౌండేషన్ అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఆధార్ మెగా క్యాంప్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి సచివాలయంలో సోమవారం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గిరిజనులకు ఆధార్ మెగా క్యాంపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానికలతో పాటు తాళ్లపూడి, మల్లూరు, దువ్వూరువారిపాలెం, పొట్టెంపాడు గ్రామాలకు చెందిన గిరిజన కుటుంబాలు ఆధార్ కార్డుల కోసం తమ వివరాలు నమోదు చేసుకున్నారు. ఐటీడీఏ ఆధార్ ఆపరేటర్లు పెంచల తేజ, పెంచలయ్య, చిట్టిబాబులు వచ్చిన గిరిజనులకు ఆధార్ సేవలు చేశారు. వారి వద్ద ఉన్న ఆధారాలను ఆన్‌లైన్ చేశారు. సుమారు 70 మందికి ఈ మెగా క్యాంపులో ఆధార్ సేవలు అందాయి. ఏపీఐఓ మస్తాన్ కార్యక్రమం ఏర్పాట్లను చూశారని, స్థానిక అధికార పార్టీ నాయకులు అదే విధంగా గ్రామ రెవెన్యూ అధికారులు ఐటీడీఏ అధికారులకు సహకారం అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. మంగళవారం కూడా క్యాంపు కొనసాగుతుందని తెలియజేశారు. అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

### డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో

# క్యాంపస్ ఉద్యోగాల ఎంపిక

### అభినందించిన కరస్పాండెంట్



**కావలి, మేజర్‌న్యూస్ :** స్థానిక ముదురుపాడులో ఉన్న డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సింగపూర్ కంపెనీకి చెందిన ఆధారిత ప్రముఖ ఏ2000 సొల్యూషన్స్ ఉద్యోగ ఎంపికలు నిర్వహించారు. దీనిలో భాగంగా సీఎస్సీ విభాగానికి చెందిన 50 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ ఎంపిక విధానంలో 5 మంది విద్యార్థులు మూడు రౌండ్‌లను ఎదుర్కొని వార్షిక జీతం 2,52,000 ప్యాకేజీ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా కళాశాలలో 5 మంది సిఎస్సి విభాగం చెందినవారు రూ.2.52 లక్షల సంవత్సర ప్యాకేజీతో చెన్నైకి చెందిన ప్రముఖ ఏ2000 సొల్యూషన్ కంపెనీలో ఉద్యోగాలు పొందడం గర్వించదగ్గ విషయమని, ఇకముందు కూడా ప్రముఖ కంపెనీలను కళాశాలకి ఆహ్వానించి, నూరు శాతం ఉద్యోగ కల్పన ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉద్యోగులుగా బయటకు వెళ్లే విధంగా శాయశక్తులా ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యార్థులను ఉద్యోగులుగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ.. మా కళాశాల నుండి 5 మంది విద్యార్థులు చెన్నైకి చెందిన ఏ2000 సొల్యూషన్ కంపెనీలో నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో పాల్గొని విజేతలుగా ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ సురేష్ కళాశాల, ఏఓ రమేష్‌బాబు, సిఎస్సి విభాగ అధిపతి ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూలుకు బస్సు సర్వీసు ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** డిపో నుంచి కర్నూలుకు బస్సు సర్వీసును ప్రారంభించినట్లు సోమవారం డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ బస్సు ఉదయగిరిలో ఉదయం 7 గంటలకు బయలుదేరి బద్వేలు, మైదుకూరు నంద్యాల మీదుగా మధ్యాహ్నం 1.30 గంటలకు కర్నూలుకు చేరుతుందన్నారు. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కర్నూలులో బయలుదేరి రాత్రి 9 గంటలకు ఉదయగిరికి చేరుతుందన్నారు. కర్నూలు నంద్యాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ బస్సు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలో టౌన్ వన్ ఫీడర్ కింద బంగ్లా సెంటర్ నుండి షఫీ హాస్పిటల్ వరకు మంగళ, బుధవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ ఎస్‌కే నాగూరువలి తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ శిక్షణ

వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు మండలంలో డిఎస్సి అభ్యర్థులకు ఆన్లైన్ శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి కళాశాల బాలుర వసతి గృహ అధికారి వెంగళరావు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిని వెంకట లక్ష్మమ్మ ఆదేశాల మేరకు టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన బీసీ ఈడబ్ల్యూఎస్ క్యాటగిరీల అభ్యర్థులు ఈనెల 10 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని వెంగళరావు తెలిపారు. దరఖాస్తుతోపాటు టెట్ అర్హత మార్పుల జాబితా, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు అందజేయాలని, మరిన్ని వివరాలకు 9492926556 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

# రోడ్డు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోండి

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రధాన రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న దుకాణాలు, ఇతర నిర్మాణాలను స్వచ్ఛందంగా ఎవరికి వారే తొలగించుకోవాలని, లేదంటే పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో విస్తరణ పనుల్లో వాటిని తొలగించేస్తామని కమిషనర్ సూర్యతేజ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 28వ డివిజన్ జర్నలిస్టు కాలనీ, కేశవులు నగర్, వేదయపాలెం కూడలి, మహాత్మా గాంధీ నగర్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జీఎన్‌టీ రోడ్డు, పొదలకూరు రోడ్డు, మినీ బైపాస్ రోడ్లలో కొన్ని ప్రాంతాలలో రోడ్లు కుదింపుకు గురై, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అంతరాయంగా ఉన్న కొన్ని ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు మార్జిన్‌ను పూర్తిగా వదిలేయాలని కమిషనర్ సూచించారు. జర్నలిస్టు కాలనీలోని ప్రజాపార్కులో అవసరమైన జిమ్ ఎక్విప్మెంట్‌ను అతి త్వరలో అందజేస్తామని నిర్వాహకులకు కమిషనర్ తెలిపారు. పార్కు నిర్వహణ అత్యంత ఆదర్శనీయంగా ఉందని నిర్వాహకులను కమిషనర్ అభినందించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రజాపార్కుల్లో సందర్శకులకు అవసరమైన క్రీడా పరికరాలు, చిన్నారుల ఆట వస్తువులను ఏర్పాటు చేసి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పర్యవేక్షిస్తామని కమిషనర్ తెలియజేశారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల నిర్మాణం, ఇతర ఇంజనీరింగ్ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. జీఎన్టి రోడ్డు నుంచి మహాత్మా గాంధీ నగర్ రోడ్డులో పొదలకూరు రోడ్డు వరకు డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తామని కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధి చెక్కా సాయి సునీల్, నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఈఈ, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, శేషగిరిరావు, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించండి





**ఈఈ శేషగిరి రావు**

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను పరిధిలోకి రాకుండా అక్రమంగా వాడుతున్న కుళాయిలను గుర్తించి పన్నుల పరిధిలోకి నమోదు చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడంలో అమెనిటీస్ కార్యదర్శులు బాధ్యత వహించాలని సూచించారు. సర్వేల ద్వారా గుర్తించిన అనధికార కనెక్షన్ల యజమానులకు నోటీసులు జారీ చేసి, పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా పైపులైన్ల లీకేజీ వివరాలను వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో అన్ని డివిజన్లకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం జోనల్ సిస్టమ్ ప్రకారం తాగునీటి సరఫరా జరిగేటట్లు పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ గిరిధర్, నగరపాలక సంస్థ ఈఈలు శ్రీనివాస రావు, డిఈలు రఘురాం, ప్రసాద్, సుధేష్ణ, ఏఈలు, వార్డు సచివాలయఅమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

# వైస్ ఛైర్మెన్లుగా పదవులకు వన్నె తెచ్చేలా అభివృద్ధికి కృషి చేయండి

- స్వాగతం పలికిన నగర పంచాయతీ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు
- ప్రజావసరాలను పరిష్కారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచన




**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బుచ్చిరెడ్డి పాళెం పట్టణ వైస్ ఛైర్మన్లను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాతీ వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ పాలన అనేది ప్రజలకు దగ్గరగా ఉండే స్థానిక పరిపాలనా వ్యవస్థ అని, పారిశుద్ధ్యం ప్రజారోగ్యం, రోడ్లు, తాగునీరు తదితర మౌలిక వసతులపై దృష్టి సారించాలని వైస్ ఛైర్మన్లకు హితోపదేశం చేశారు. అధికారులను సహచర సభ్యులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వైస్ ఛైర్మెన్లుగా పదవులకు వన్నె తెచ్చేలా బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధికి పాటు పడాలని హితవు పలికారు.

### శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక 6వ డివిజన్ పప్పుల వీధి పార్క్ ఆవరణలో వెలసి ఉన్న శ్రీ అభిరామిదేవి సమేత శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఎంతో మంది నిరుపేదలు తమ ప్రాంతంలో ఉన్నారని, స్వామివారి కృపతో వారి ఆకలి తీర్చాలని సంకల్పంతో గత నాలుగేళ్ల నుంచి ప్రతి సోమవారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పైగా పేద ప్రజలు తమ ఆకలి తీర్చుకున్నారని కమిటీ సభ్యులు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సోమవారం జరిగే ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, పేద ప్రజలు పాల్గొనవలసిందిగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో అమరేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం




**బోగోలు మేజర్ న్యూస్:** బోగోలు మండలం మంగమూరు క్రాస్ రోడ్ వద్ద సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కావలి నుండి నెల్లూరు వైపుగా వెళుతున్న కారు మంగమూరు నుండి కొండబిట్రగుంట వైపుగా వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణహాని కలగకపోవడంతో స్థానికులు ఊపిరిపించుకున్నారు. రోడ్డు ప్రమాద సమాచారం అందుకున్న హైవే మొబైల్ పోలీసులు ట్రాఫిక్‌ను అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రించారు.

## కాజ్‌వే తనిఖీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నాణ్యతా ప్రమాణాలతో కాజ్‌వే నిర్మాణ పనులు చేయాలి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కాజ్‌వే నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకూరు పేట మండలం ముదివర్తిపాళెం కాజ్‌వే నిర్మాణ పనులను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులు, కాంట్రాక్టర్‌తో ఆమె మాట్లాడారు. ఇంజినీరింగ్ సిబ్బంది పర్యేక్షణలో కాజ్‌వే నిర్మాణ పనులు చేయవలసిందిగా కాంట్రాక్టర్ రమేష్ చౌదరికి సూచించారు. ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాల పర్యేక్షిస్తూ త్వరితగతిన కాజ్ వే నిర్మాణ పూర్తయ్యేలా చూడాలని ఇరిగేషన్ ఇంజనీర్లు విజయభాస్కర్ రెడ్డి, నాగరాజులను కోరారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, చెంచుకిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి,జనసేన చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో కోవూరు ఎమ్మెల్యే భేటీ

### చక్కెర కర్మాగారం సమస్యపై చర్చ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో చక్కెర కర్మాగారం రైతులు, కార్మికులు, షేర్ హెూల్డర్లతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏపీఐఐసీకి అప్పగించి పరిశ్రమల ఏర్పాటు చేయడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన మొదలైన అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై దృష్టిపెట్టిందని, రైతులు, కార్మికులు ఆలోచించి ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. కార్మికులకు బకాయిలను చెల్లించేందుకు సీఎం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సుమారు 124 ఎకరాల భూములను ఏపీఐఐసీకి అప్పగించి పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా 10వేల ఉద్యోగాలు పరోక్షంగా, మరో 30వేల ఉద్యోగాలు మొత్తం సుమారు 40వేల వరకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులు చర్చించుకుని తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. కార్మికులు తమకు చెల్లించాల్సిన 24కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చూడాలని విన్నవించారు. అలాగే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రత్యేకంగా సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కోవూరు చక్కెర కర్మాగారం విషయమై ఇటీవల తాను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే కలెక్టర్ల కాన్ఫరెన్సులో కలెక్టర్ ఈ విషయమై సీఎంకు వివరించగా, సానుకూలంగా స్పందించిన సీఎం.. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. అలాగే ఏపీఐఐసీకి ఫ్యాక్టరీ భూములు అప్పగించి పరిశ్రమలు ఏర్పాటు చేయడం, పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఆమె వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులతో ప్రాథమికంగా చర్చించామని, రైతులు, కార్మికులు తెలిపిన అభిప్రాయాల మేరకు మరోసారి సీఎంతో చర్చించి, సీఎం ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీ విషయమై అందరికీ మంచి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆమె చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ షుగర్ కేన్‌జాన్ విక్టర్, రైతు సంఘాల నాయకులు శ్రీనివాసులు, శ్రీరాములు, సిఐటియు నాయకులు టివివి ప్రసాద్, షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణ, షేర్ హెూల్డర్లు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వేసవి జాగ్రత్త చర్యల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా 13 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూర్యతేజ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వేసవి కాలం తీవ్రమైన ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న సమయాల్లో అత్యవసర సమయాల్లో మాత్రమే ఆరుబయట సంచరించాలని, గొడుగు, టోపీ, కళ్ళజోడు తదితర వస్తువులను తప్పకుండా వినియోగించాలని తెలిపారు. అదేవిధంగా నగరవ్యాప్తంగా రోడ్లపై నిరుపయోగ స్థితిలో వదిలేసి ఉన్న 113 వాహనాలను ఇప్పటి వరకు గుర్తించి, వాటి యజమానులకు తెలియజేశామని వివరించారు. స్పందించని వారి వాహనాలను ట్రాఫిక్ పోలీసుల వారి సహాయంతో స్వాధీనం చేసుకుని నగరంలో గుర్తించిన 4 ప్రాంతాల్లో డంప్ చేస్తున్నామని, వీలున్నంత త్వరగా వేలం నిర్వహించి తరలించేస్తామని కమిషనర్ తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ 6, హౌసింగ్ 12, టౌన్ ప్లానింగ్ 14, రెవెన్యూ 08, అకౌంట్స్ 03, ఆప్కోస్ 5, ఎస్టాబ్లిష్మెంట్ 4.. మొత్తం 52 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ శేషగిరిరావు, రహంతు జానీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 23, 24 వార్డుల పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న ఆరోగ్య అధికారి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 23 వార్డును సందర్శించారు. పర్యవేక్షణలో భాగంగా బ్లాక్‌స్పాట్‌లను గ్రీన్‌స్పాట్‌లుగా మార్చడం, మైనర్ డ్రైన్స్‌లో స్ప్రేయింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. 8 బ్లాక్ స్పాట్స్‌లలో 4 వాటిని పరిశుభ్రం చేసి గ్రీన్ స్పాట్స్‌గా మార్చారని తెలిపారు. అనంతరం 24 వార్డు – కల్లూరుపల్లి టిడ్కో గృహ ప్రాంగణాలలో పారిశుధ్య కార్యకలాపాలను పరిశీలించారు. కల్లూరుపల్లి గోశాలలోని నగరం నుంచి తరలించిన పశువుల యొక్క వివరాలు, జరుగుతున్న కార్యకలాపాలు పరిశీలన చేశారు. అనంతరం స్థానిక ఏసీ మార్కెట్ అన్నా క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడి ఫుడ్ క్వాలిటీ గురించి ప్రజల అభిప్రాయం తెలుసుకున్నారు. క్యాంటీన్ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.



### అర్జీలు సమర్పించిన కనికరించని

# రెవెన్యూ అధికారులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** భూ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం చుట్టూ నెలలు, ఏళ్లుబడి తిరిగి అర్జీలు సమర్పిస్తున్న పరిష్కారం లేదని, సమస్యలు పరిష్కరించడం లేదని పలువురు అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు పలువురు వినతుల సమర్పించారు. సమస్యలు పరిష్కారానికి ఎన్నిసార్లు అర్జీలు సమర్పించిన పరిష్కారం కావడం లేదని అర్జీదారులు బహిరంగంగా విమర్శలు చేశారు. ఓ రైతు ఏకంగా కార్యాలయంలో తహసిల్దార్ సుభద్ర, డిప్యూటీ తహసిల్దార్ జహీర్ ఖాన్‌లపై వాదనకు దిగారు. నాలుగు నెలలుగా తిరుగుతున్న రేపు, మాపు అంటూ.. కాలయాపన చేస్తున్నారని, పనులు వదులుకొని మీ వద్దకు రావాల్సి వస్తుందని, సమస్యలు పరిష్కరించడంలో జాప్యం జరుగుతుండడంతో గ్రామంలో ఇరువురి మధ్య ఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నివేశ స్థలం ఆక్రమించారని సింగనబోయిన బాల చెన్నయ్య మాట్లాడుతూ.. 2008లో 1225 సర్వే నెంబర్లు 80 మంది లబ్ధిదారులకు ఇంటి నివేదిక స్థలం మంజూరు చేసిందని, ఆ స్థలాన్ని ఓ వ్యక్తి భూమిని ఆక్రమించి జామాయిల్ సాగు చేయడంతో పాటు చుట్టూరా ఫెన్సింగ్ వేశారని, ఆక్రమదారుడుపై చర్యలు చేపట్టి తమకు హద్దులు చూపాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువైందని వాపోయారు. ఏవిధంగా అనేక మంది రైతులు రెవెన్యూ సమస్యలతో రోజు కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారుల్లో స్పందన కరువైందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నెల్లూరు జిల్లా జడ్జి యామిని బదిలీ



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ యామినిని కడప జిల్లా జడ్జిప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 54 మంది న్యాయమూర్తులను బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా గత మూడున్నరేళ్లుగా పనిచేసి జిల్లాలో చెరగని ముద్రవేశారు. ముఖ్యంగా లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో నెల్లూరు జిల్లాను విజయవంతంగా రాష్ట్రస్థాయిలో అనేకసార్లు అగ్రస్థానంలో నిలిపారు. న్యాయవాదుల పట్ల ముఖ్యంగా జూనియర్ న్యాయవాదుల పట్ల కోర్టు సిబ్బంది పట్ల, జిల్లా పోలీసు శాఖ రెవెన్యూ శాఖ అధికారుల సిబ్బంది పట్ల, ఎంతో గౌరవ భావంతో మెలిగేవారు. వీరిస్థానంలో నెల్లూరు జిల్లా జడ్జిగా అనంతపురం జిల్లా జడ్జి శ్రీనివాస్‌ను నియమించారు. నెల్లూరు ఫ్యామిలీ కోర్టు జడ్జ్, ఆరవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్‌కుమార్‌ను, గూడూరు ఏడవ అదనపు జిల్లా జడ్జిగా నియమించారు. అలాగే వీరిస్థానంలో నెల్లూరు ఫ్యామిలీ కోర్టు జడ్జిగా కాకినాడ ఆరవ అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న నిఖిత ఆర్‌ఓరాను నియమించారు. ప్రస్తుతం గూడూరు ఏడవదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న షమీ పర్వీన్ సుల్తానా బేగంను గుంటూరు జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జిగా నియమించారు. ఫ్యామిలీ జడ్జి పవన్‌కుమార్ గత మూడేళ్లకాలంలో అనేక కుటుంబ, వివాదాలు పరిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా పేరు గడించారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల అంకురార్పణ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు స్వామివారికి అంకురార్పణ కార్యక్రమం సోమవారం సాయంత్రం 7 గంటలకి దేవస్థాన అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఆలయాన్ని దీపకాంతులతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలుగా పుట్ట శ్రీనివాసులురెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించగా, చైర్మన్ చంద్రమౌళిరెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో వైభవంగా నిర్వహించారు.

# సోమశిల హైలెవెల్‌తో సాగు, తాగునీరు అందిస్తాం

- జల జీవన్‌తో ప్రతి ఇంటికి త్రాగునీరు
- మూడు సెంట్లు స్థలంతో ఇళ్ల నిర్మాణాలు
- పాఠశాలల ప్రారంభంలోపు 'తల్లికి వందనం'
- గాడిన పెడుతూ ముందుకెళ్తున్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మెట్ట వరప్రసాదిని ఆనం సంజీవరెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్‌ను కూటమి ప్రభుత్వంలోనే నిర్మించి సాగు త్రాగునీరు అందించే విధంగా ప్రణాళిక సిద్ధమైందని అందుకు అధికారులు పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. రాబోయే నాలుగేళ్లలో కెనాల్ పనులు పూర్తయి మెట్ట ప్రాంతానికి సోమశిల జలాలు అందుతాయన్నారు. ఆయన సోమవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడులో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఉపాధి చూపాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉందని అన్నారు. దీంతో పాటుగా జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చొరవ తీసుకుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను వెనక్కి పంపించే ప్రయత్నం చేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రధానిమంత్రితో చర్చించి సమయాన్ని పెంచి ప్రతి ఇంటికి కులాయిని ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తుందన్నారు. అలాగే ఇల్లు లేని కుటుంబాలకు మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించి రెండున్నర లక్షల రూపాయలు అందించి నిర్మాణాన్ని చేపట్టే దిశగా ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. గత ప్రభుత్వం సెంటు భూమి ఇచ్చే కేవలం ప్లాట్లు చూపించే చేతులు దులుపుకున్న సంగతి అందరికీ తెలుసునన్నారు. ఆ సెంటు స్థలంలో ఇళ్ల నిర్మాణం ఎలా జరుగుతుందో ప్రజలే ఆలోచించాలన్నారు. అందుకు గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో మూడు సెంట్లు పెంచి ఎల్ల నిర్మాణాన్ని చేపట్టడానికి సిద్ధమయ్యారన్నారు. అంతేకాకుండా తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేల రూపాయలు చొప్పున పాఠశాలలో ప్రారంభమయ్యే లోపు వారి ఖాతాల్లో జమ అవుతుందని అన్నారు. ఇప్పటికే పెన్షన్ పెంపు, ఉచిత సిలిండర్ల పథకాలను ప్రారంభించిన కూటమి ప్రభుత్వం మరెన్నో పథకాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందన్నారు. మరో రెండు మాసాల్లో రైతు భరోసాను కూడా రైతుల ఖాతాలో జమ చేయునున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో నియోజకవర్గానికి కుట్టు మిషన్ కేంద్రాలు నాలుగు మాత్రమే ఇచ్చారన్నారు. కానీ ఆత్మకూరు నియోజకవర్గానికి 7 కేంద్రాలను తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రత్యేకించి మొదటి విడతలో పది లక్షల చొప్పున గ్రామాలకు సిసి రోడ్లను ఏర్పాటు చేయడంతో పాటు రెండో విడతలో మరో 15 లక్షలు చొప్పున సిసి రోడ్లకు నిధులు కేటాయించి పనులు జరిపామని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజల వద్ద నుంచి వచ్చిన సమస్యల అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానందరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శాఖమూరి నారాయణ, మాజీ మండల ఉపాధ్యక్షులు కోనంకి శ్రీనివాసులునాయుడు, టిడిపి నాయకులు వనిపెంట రమణారెడ్డి, క్రిష్టిపాటి మధుసూదన్ రెడ్డి, పరిమి గోవిందయ్య నాయుడు, పెగళ్లపాడు మాజీ సర్పంచ్ శేషం హజరత్ బాబు, ఎలాగాల వెంకటేశ్వర్లు, పాలెం పోలయ్య, కర్రావుల శ్రీనివాసులు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని ఎన్‌బిటి కాలనీలో సోమవారం ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఐవీ సుజాత జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో మాతా శిశు సంరక్షణపై స్లోగన్స్ ఇస్తూ.. ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అవగాహన కార్యక్రమం యూపీహెచ్‌సీ ఎన్‌బీటీ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుజాత మాట్లాడుతూ.. మాతా శిశు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తూ, ఆరోగ్య కరమైన ప్రారంభాలు ఆశాజనకమైన భవిష్యత్తు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తల్లి, నవజాతా శిశు మరణాలను అంతం చేయడానికి, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం శ్రేయసుకు ప్రాధాన్యత ఇవ్వటానికి ప్రయత్నాలు వేగవంతం చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లాలో నివారించదగ్గ తల్లి నవజాత శిశు మరణాలు జరగకుండా చూడాలని, ప్రతి గర్భిణీ స్త్రీ ని త్వరిత గతిన గుర్తించి అన్నీ రకాల వైద్య ఆరోగ్య సేవలు అందించాలని, అన్నీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ప్రభుత్వ ఆసుపత్రి కాన్పులు ప్రోత్సహించాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి ఉమామహేశ్వరి, జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ, డెమో కె. కనకరత్నం, డిపిహెచ్ఎ మంజుల, యుపిహెచ్‌సి వైద్యాధికారులు రీణాభారతి, కుసుమ కిరణ్, హెల్త్ సూపర్ వైజర్లు జయలక్ష్మీ, రమణి, కమ్యూనిటి ఆర్గనైజర్ కె. వెంకటేశ్వర్లు, పిఎంపి అధ్యక్షులు శాఖమూరి వేణుగోపాల్, సెక్రెటరీ గోరంట్ల శేషయ్య, రిచ్, దుర్గ నర్సింగ్ స్కూల్ విద్యార్థినులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై స్పందించి పరిష్కరించండి : అడిషనల్ ఎస్పీ సౌజన్య



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్య పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 100 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ..**

మనుబోలు పరిధికి చెందిన వృద్దుని పెద్ద కుమారుడు సునీల్ తనకు తెలియకుండా తన మీద ఉన్న పొలాన్ని అమ్మేశాడని, అడిగితే కొట్టి వేధిస్తున్నాడని, అదేవిధంగా ఆత్మకూరు పరిధికి చెందిన వృద్దుని తన పెద్ద కుమారుడు కార్తీక్ ఆస్తిని పంచాలని లేదంటే ఇంట్లో నుండి వెళ్ళమని వృద్దులైన నన్ను, నా భార్యను వేధిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా బుచ్చి పరిధికి చెందిన మహిళను, తన భర్త అనుమానంతో వేధింపులకు గురిచేస్తున్నాడని, బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళను, తన భర్త కుటుంబ తగాదాల వేసుకుంటూ వేధిస్తూ, తను దాచుకున్న డబ్బు బంగారం తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయాడని, ఆచూకీ కనుగొని, విచారించి న్యాయం చేయాలన్నారు. కోవూరు పరిధికి చెందిన మహిళను, బివి నగర్‌కు చెందిన రమేష్‌రెడ్డి అనే వ్యక్తి ఇరిగేషన్ శాఖలో ఇద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 8 లక్షలు తీసుకున్నాడని, ఉగ్యోగం విషయం అడగగా ఇంటికి వచ్చి, కులం పేరుతో దూషించి, చంపుతానని బెదిరించాడని, న్యాయం చేయాలని కోరారు. వేదాయపాలెం పరిధికి చెందిన వ్యక్తి సాఫ్ట్వేర్ ఉద్యోగం కోసం హైదరాబాదుకు చెందిన అరవింద్, శ్రీకాంత్, అభిషేక్‌లను ఆశ్రయించడంతో వారు బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 4. 35 లక్షలు తీసుకొని మోసం చేశారని, న్యాయం చేయాలని కోరారు.

### విద్యార్థులతో మాజీ ఉప రాష్ట్రపతి

# వెంకయ్య నాయుడు ముఖాముఖి

**పిల్లల ప్రతిభకు ప్రోత్సాహంగా నగదు బహుమతులు**

**మాతృభాష ప్రాముఖ్యతపై పాఠాలు**




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రజా మందిరంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పాల్గొన్న "పిల్లలతో ముచ్చట్లు" కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులతో ముఖాముఖి చర్చలో భాగంగా ఆయన జీవితంలో అనుసరించవలసిన విలువలపై పలు సూచనలు అందించారు. విద్యార్థులు పాటలు, పద్యాలతో తమ ప్రతిభను ప్రదర్శించగా, వెంకయ్య నాయుడు వారిని అభినందించి నగదు బహుమతులతో ప్రోత్సహించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ల వాడకాన్ని పరిమితం చేయాలని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలెంతో అవసరమని గుర్తు చేశారు. 'గూగుల్ కంటే గురువు మిన్న.. సమయపాలన ప్రతి ఒక్కరూ పాటించాలని, మాతృభాష అనేది కంటిచూపు లాంటిదైతే, ఇంగ్లీషు కళ్లద్దం లాంటిది' అని వ్యాఖ్యానించారు. చిన్ననాటి నుండే మాతృభాషను అలవర్చుకోవాలని, భారతీయ సంస్కృతిని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విధంగా కొనసాగింది.



# ఆడబిడ్డను కాపాడాలి.. శిశు మరణాలు తగ్గించాలి

## విశ్రాంత డిఎంఅండ్‌హెచ్‌ఓ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో ఆడబిడ్డను కాపాడినట్లయితే ఆ సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని విశ్రాంత డిఎంహెచ్‌ఓ మాశిలామణి తెలిపారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని కేఎంఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సుజాతనగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ సుజనా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ మాశిలామని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకమని తెలిపారు. పేదల పట్ల ఆయనకున్న ప్రేమ అభిమానం వ్యక్తమవుతుందన్నారు. భవిష్యత్తులో ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో పేదలకు మరి ఎంతో సేవ చేయాలని కోరుకున్నారు. డాక్టర్ మాశిలమని మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం, నా ఆరోగ్యమే నా హక్కు అనే విధంగా సరైన జీవన శైలితో ఆరోగ్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా చిన్నారి శిశు ఆరోగ్యవంతమైతే ఆమె భవిష్యత్తు శుభప్రదంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవన విధానం మత్తు పదార్థాల వినియోగం పని ఒత్తిడి, నిద్రలేమి కారణాలతో రోగాలు చుట్టుముడుతున్నాయన్నారు. ప్రధానంగా షుగర్, బిపి, థైరాయిడ్, గుండె, కాలేయం, మానసిక సమస్యలతో ఎక్కువ మంది ఆసుపత్రులకు వెళ్తున్నారన్నారు. ఎక్కువ శాతం జీవనశైలి విధానం వల్లే రోగాలను కొని తెచ్చుకుంటున్నారన్నారు. బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యం కూడా ముఖ్యమని దానిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ



వైద్యశాలలో ప్రస్తుతం అనేకమైన సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి అన్ని పరీక్షలు ఉచితంగా చేసుకొని ఉచితంగా కాన్పు చేయించుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే చిన్నపిల్లలకు నాటువైద్యం చేయించక వైద్యశాలకు వెళ్లి వైద్యుని సహాయంతో చికిత్స పొందాలన్నారు. ఆ విధంగా కాకుంటే శిశు మరణాలు జరుగుతాయని తెలిపారు. ఈ కాలనీ ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేశామని, పేదలకు చేతనైన సహాయం చేయడానికి ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ముఖ్యఅతిథిని శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, స్నేహ, ప్రీతిక, కాజా మస్తాన్, మల్లికార్జున, కీర్తన, ప్రేమలీల, శ్రీనివాసులు, సుజిత్, తిరుమలేష్, కాలనీవాసులు ఉన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

## మండల టీడీపీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం.. బలగం అని దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమని, ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇస్తుందని, కార్యకర్తల మనోభావాలను అభిప్రాన్ గురించి ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం మాత్రమేనని జలదంకి మండలం టీడీపీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన జలదింకిలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, నియోజకవర్గ టీడీపీ కార్యాలయ సిబ్బందితో కలిసి మండలంలోని 47 బూత్ కమిటీ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువతి యువకులు ఎవ్వరూ కూడా నష్టపోకూడదని, పార్టీ కోసం పని చేసిన టీడీపీ కుటుంబ సభ్యులు బాగుకోసం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రవేశపెట్టారని తెలిపారు. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువతి యువకులు ఎవ్వరి కుటుంబాలలో అయినా ప్రమాదవశాత్తు మరణించినా.. సాదారణ మరణాలు సంభవించినా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మృతి చెందిన కుటుంబాలకు ప్రమాదంలో మరణిస్తే 5 లక్షల రూపాయలను, సాదారణ మరణాలు సంభవించినా వారికి 2లక్షల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వంటేరు జయచంద్రా రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కరియావుల అప్పలనాయుడు, కంచర్ల వినోద్ నాయుడు, నక్క మాధవరావు, ఏగూరు రఘు, జాజుల శివరామయ్య యాదవ్, ఉన్నం రవి, గునిపాటి వెంకటేశ్వర్ రెడ్డి, మట్టేపు కొండలరావు, వల్లూరు మాధవరావు, వింత సుబ్బారెడ్డి, మద్దూరి శ్రీనివాసులు రెడ్డి, గద్దగుంట చిన్నబ్బయ్య మందాటి మాల్యాద్రి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వాసిలిలో ఆర్‌బికె ట్రాక్టర్ గోల్‌మాల్ కథ కంచికేనా !

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు, అవకతవకలు, అవినీతికి అంతే లేకుండా ఉండగా అందులో భాగంగా చోటుచేసుకున్న ఒక ట్రాక్టర్ విషయం కూడా ఎలాంటి చర్యలు లేకుండా అటకెక్కినట్లుగా ఉంది. అప్పట్లో వాసిలి రైతు భరోసా కేంద్రానికి వైఎస్ఆర్ యంత్రసేవా కార్యక్రమం ద్వారా ఒక ట్రాక్టర్‌ను ప్రభుత్వం సమకూర్చింది. ఒక రాత్రివేళ అధికారులు సర్పంచ్‌కు సమాచారం లేకుండా అధికార నాయకులకు స్వాధీనం చేసి వెళ్ళారు. అసలే ఆ గ్రామ దళిత మహిళా సర్పంచ్ చెలికా రమాదేవి అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, తనకు సహకరించడం లేదని, తాను స్వంత నిధులతో కొన్ని పనులు చేసినా నిధులు రాకుండా చేస్తున్నారని, తన సంతకాలు ఫోర్జరీచేసి మభ్యపెట్టి తనచేత వ్రేలిముద్ర వేయించుకొని నిధులు డ్రాచేశారంటూ ఆమె జిల్లాకలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, డిఎల్‌డివో, ఎంపిడివోలకు పలుదపాలు ఫిర్యాదులు చేసినా ఎవరూ చర్యలు తీసుకోలేదు. ట్రాక్టర్ విషయం కూడా తనకు తెలియదని ఆమె వాపోతుండగా అధికారులు గ్రామంలోని ఒకనేతకు చెందిన పాతట్రాక్టరును తెచ్చి నెంబరు కన్పించకుండా చేసి సర్పంచ్‌ను పిలిచి నిలబెట్టి ఒక ఫోటో తీసి మమ అన్పించారు. ఈవిషయమై అప్పట్లో సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా, పత్రికల్లో వార్తలు ప్రచురితమైనా ఎవరూ స్పందించలేదు. ఈట్రాక్టర్



విలువ 16లక్షల రూపాయలు ఉంటుందని చెబుతుండేవారు. ట్రాక్టర్‌ను అదే రోజు విక్రయించారని సర్పంచ్ తదితరులు తెలుపగా మేజర్‌న్యూస్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా పొంతనలేని సమాధానాలతో దాటవేశారు. గ్రామంలో సచివాలయం, ఆర్‌బికె. పాలకేంద్రం భవనాలను పునాదులకే ఏళ్ళతరబడి పరిమితం చేసినా, పంచాయతీభవనం , పాఠశాల భవనాన్ని కూలగొట్టి కలపను అన్యాక్రాంతం చేసినా, లక్షలాదిరూపాయల చెరువులో చేపలను అనధికారికంగా కొల్లగొట్టినా అధికారులెవరూ అప్పట్లో పట్టించుకునే పరిస్థితి కానరాలేదు. మరి ఈ నూతన ప్రభుత్వమైనా వాసిలిలో జరిగిన అక్రమాలు, అవినీతి,ట్రాక్టర్ అన్యాక్రాంతం , భవనాల నిర్మాణాలు తదితరాల గురించి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చలివేంద్ర ఏర్పాటు అత్యంత ప్రయోజనకరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు వద్ద చలివేంద్రను ఏర్పాటు చేయడం అత్యంత ప్రయోజనకరమని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రంను స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు వి.దేవసేనమ్మ ప్రారంభించారు. అతిధిగా హాజరైన కుడుముల సుధాకర్‌రెడ్డి ప్రసంగిస్తూ.. ఎరువులు, పురుగల మందులు, విత్తనాల డీలర్ల సంఘం తమ వ్యాపారాలతోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుండడం, ఈ మండు వేసవిలో బస్టాండువద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం చలివేంద్రను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో కూడా వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా చేపట్టాలని సుధాకర్‌రెడ్డి కోరారు. ఏడిఏ దేవసేనమ్మ మాట్లాడుతూ.. ప్రయాణీకుల సౌకర్యార్థం తమ సూచన మేరకు డీలర్లు చలివేంద్ర ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డీలర్లసంఘ అధ్యక్షుడు నెల్లూరు వీరారెడ్డి మాట్లాడుతూ.. తాము తమ వ్యాపారాలు సాగిస్తూనే తరచూ ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేపడుతుంటామన్నారు. నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి స్పూర్తితో తమవంతుగా సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీలర్ల సంఘ నాయకులు ప్రసాద్‌రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పలువురు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్విఘ్నంగా సాగుతున్న 'కంచి'సామాజిక సేవలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో పారిశ్రామికవేత్త, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి అందిస్తున్న విశేష,అనూహ్య సామాజికసేవలపరంపర నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఆయన చేస్తున్న సామాజికసేవలు ఆత్మకూరు పట్టణంలోనే కాకుండా ఆత్మకూరు, ఉదయగిరి తాలూకాలకు చెందిన అనేక వర్గాలవారికి అత్యంత ప్రయోజనకరంగా ఉంటున్నాయి. ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, మర్రిపాడు, చేజర్ల, సంగం, వింజమూరు, ఉదయగిరి, దుత్తలూరు, కడపజిల్లా గోపవరం తదితర మండలాల నుండి ఆత్మకూరు ప్రభుత్వ జిల్లావైద్యశాలకు వచ్చేవారికి అక్కడ వైద్యసేవలతోపాటు కంచి అందిస్తున్న భోజనసదుపాయాలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటున్నాయి. అచిరకాలంలోనే ప్రజావసరాలు తెలుసుకోవడంలో మేటిగా, ప్రజలకు సేవలందించడంలో ఘనాపాటిగా, నిత్యాన్నదాతగా, సామాజిక సేవామూర్తిగా పేరుగాంచిన పరమేశ్వరరెడ్డి పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల స్వంత నిధులతో నిర్వహిస్తుండగా తమ సేవలను అందరూ అందుకోవడం అత్యంత సంతోషకరంగా ఉందని, తామందిస్తున్న సేవలు సంతృప్తినిస్తున్నాయని, తానందించే సేవలకు స్వచ్ఛందంగా సంపూర్ణ సహకారమందిస్తున్న వారి సేవలు అమోఘమని, వారికి సర్వదా కృతజ్ఞుడనని పరమేశ్వరరెడ్డి చెబుతున్నారు. 2023 మార్చిలో ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారితోపాటు వచ్చే సహాయకులు, ఇన్‌పేషెంట్ల వద్ద ఉండే సహాయకులు మధ్యాహ్నం భోజనానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితిని పరమేశ్వరరెడ్డి గమనించారు. ఆత్మకూరు పట్టణానికి 2 కిలోమీటర్ల దూరంలో హాస్పిటల్ ఉండడం, అక్కడ రోగులు వైద్యపరిక్షలు నిర్వహించాక నడిఝామున పట్టణంలోకి వెళ్ళి భోజనం తెచ్చుకుంటూ ఇబ్బందిపడుతున్నారని భావించిన కంచి తమ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని భావించారు. వెంటనే 2023 మార్చిలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించి తన జీవితాంతమే కాకుండా తదనంతరం కూడా అన్నదానం కొనసాగించేలా నిత్యాన్నదాన కార్యక్ర మం ప్రారంభించారు. అందరికి హెూటల్స్‌కన్నా నాణ్యంగా ఉండేలా అన్ని రకాల వంటకాలతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ నిర్వ హణకుగాను 65 లక్షల రూపాయల వ్యయంతో హాస్పిటల్ ప్రాంగణంలో అధునాతన భవనాన్ని నిర్మించారు. రోజుకు 650 నుండి 750 మంది అక్కడ భోజనం చేస్తూ అత్యంత రుచికరంగా అన్ని రకాల పధార్థాలతో భోజనం సమకూరుస్తున్నారని అందరూ పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు భారతి సేవా సమితి ప్రతినిధులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు.

# అన్నదాతలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

- ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతల్లో నగదు
- కోవూరు నియోజకవర్గం నుంచి రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కోవూరు రైతాంగ అభినందనలు
- నెల్లూరు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం 75 వేల టన్నులు ధాన్యం సేకరిస్తే..
- ఒక కోవూరు నియోజకవర్గం నుంచే 30 టన్నులు ధాన్య సేకరణ



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసం రైతు సోదరులతో కోలాహలంగా మారింది. విడవలూరు మండల రైతులు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. ఎన్నికలప్పుడు అన్నదాతలను ఆదుకుంటామని చెప్పిన హామీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నిలబెట్టుకున్నారని రైతులు తెలిపారు. గతంలో లారీల కొరత, ఖాళీ గోనె సంచులు దొరకక అన్నదాతలు అల్లాడేవారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సంవత్సరం ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి క్షేత్ర స్థాయి పరిస్థితి వివరించాక అధికారుల తీరులో మార్పు వచ్చిందన్నారు. ఒక్క విడవలూరు మండలానికే జాయింట్ కలెక్టర్ 3సార్లు వచ్చారన్నారు. జిల్లావ్యాప్తంగా 75 వేల టన్నులు ధాన్య సేకరణ జరిగితే ఒక్క కోవూరు నియోజక వర్గంలోనే 30 వేల టన్నులకు పైగా ధాన్య సేకరణ చేసిన అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. విడవలూరు మండలంలో 11,244 టన్నులు ధాన్య సేకరణ గతంలో ఎన్నడూ జరగలేదని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో మాతూరు శ్రీనివాసులు రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, గునపాటి వరదారెడ్డి, కొప్పర్తి హరనాథ్, చంద్రమోహన్, అలగానిపాడు సర్పంచ్ శీనయ్య, చరణ్, పోలిరెడ్డి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

- ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి
- జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి టిడ్కో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో పలువురు లబ్ధిదారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కొందరు లబ్ధిదారులకు వయసు ఎక్కువ అవ్వడంతో లోన్లు మంజూరు కాకపోవడంతో.. వారి కుటుంబ సభ్యుల పేరు మీద లోన్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. అలాగే అనేక సమస్యలతో వచ్చిన లబ్ధిదారులకు ఆయన భరోసా ఇచ్చారు. పరిష్కారానికి మార్గాన్ని చూపారు. అలాగే నగరం లోని 23వ డివిజన్లో వాటర్ లీకేజీ అవ్వడంతో స్థానికులు ఇబ్బందులకు గురి కావడంతో ఆ సమస్యను నూనె మల్లికార్జున యాదవ్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించి ఆయన కమిషనర్ సూర్య తేజ దృష్టికి తీసుకెళ్లి సమస్త పరిష్కారాన్ని కృషి చేశారు, ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ విలేకరులతో మాట్లాడారు టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. నగర అభివృద్ధికి మంత్రులు నారాయణ, రామ్ నారా యణ రెడ్డిలు ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గునుకుల కిషోర్, వర్షాచలం రాజేష్, దాసరి పోలయ్య, సనత్, శ్రీకాంత్ రాయ ల్, నరహరి, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ రామ్, యాసిన్ మరియు జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్ – ప్రజా సమస్యల పరిష్కార్ వేదికకు 583 అర్జీలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 583 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 583 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 245, మున్సిపల్‌శాఖకు సంబంధించి 39, సర్వేకు 51, పంచాయతీరాజ్ శాఖకు 43, పోలీస్ శాఖకు సంబంధించి 94 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కర్మక్రతువుల భవనానికి శంకుస్థాపన

### హాజరైన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల గ్రామపంచాయతీ, అప్పయకండ్రిగ గ్రామంలో కర్మక్రతువుల భవన నిర్మాణ పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. అప్పయ కండ్రిగ గ్రామంలో ఇప్పటికీ చాలా అభివృద్ధి చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్థులు మరికొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. వాటిని కూడా సాధ్యమైనంత త్వరలో నిధులు ఏర్పాటు చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల్లూరు రూరల్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అమంచర్ల సర్పంచ్ రమణమ్మ, ఉప సర్పంచ్ మల్లినేని వేణు నాయుడు, టిడిపి నాయకులు వాక వెంకటేశ్వర్లు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు అల్లాబక్షు, సాగినీటి సంఘం చైర్మన్లు నెట్టెం చిరంజీవి నాయుడు, గుడి రఘురామయ్య, టిడిపి నాయకులు దాసరి అశోక్, గుడి మస్తానయ్య, నంబూరు వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగ నియామక పత్రాలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2022–23 సంవత్సరంకు సంబంధించి జారీ చేయబడిన ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన విభిన్న ప్రతిభవంతులకు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. అంధులు, బధిరులు, శారీరక వైకల్య విభాగాల్లో లైబ్రరీ అసిస్టెంట్, టెక్నికల్ విభాగంలో టైపిస్ట్, కామాటి, ఫిట్టర్ కూలి, పీహెచ్ వర్కర్ మొదలగు ఆరు పోస్టులకు ఎంపికైన దివ్యాంగులకు నియామక పత్రాలు అందజేశారు. సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ఆర్ఎస్ఆర్ విద్యార్థిని



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం.బిందుశ్రీ అండర్ 20 రెజ్లింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిందుశ్రీ ఈనెల 4, 5, 6, తేదీలలో రాజమండ్రిలో అండర్ 20 స్టేట్ లెవెల్ పోటీలలో పాటిస్పేట్ చేయగా ప్రథమ స్థానం పొంది గోల్డ్‌మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయస్థాయిలో ఈనెల 19, 20, 21 తేదీలలో నేషనల్ మీట్ రాజస్థాన్ రాష్ట్రంలోని కోటలో జరగబోతున్న పోటీలకు కూడా ఎంపికైనట్లు తెలిపారు. సోమవారం బిందుశ్రీని కళాశాల ప్రిన్సిపల్‌తోపాటు హెచ్ అండ్ఎస్ హెచ్ఓడి డాక్టర్ లక్ష్మీ, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ కుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలుపుతూ.. రాబోవు జాతీయస్థాయి పోటీలలో ప్రథమస్థానం సాధించాలని ఆశీర్వదించారు.